ప్రజా సమస్యల పరిష్కార వేదిక పున : ప్రారంభం : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని పున ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా గత నెల రోజులుగా తాత్కాలికంగా నిలుపుదల చేసిన ప్రజా కార్యక్రమాన్ని తిరిగి ఈనెల 9వ తేదీ నుంచి యధావిధిగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు డివిజన్, మండల ప్రధాన కేంద్రాల్లో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. డివిజన్, మండల కేంద్రాల పరిధిలో ఉన్న ప్రజలు ఆయా కార్యాలయాలకు వెళ్లి దరఖాస్తులను సమర్పించాలని కోరారు.

'అపరాల' అగచాట్లు..!

జాలిపూడిలో పెసర పంటను ఆరబెడుతున్న రైతులు

- ధర లేక, దిగుబడి రాక రైతుల ఆవేదన
- కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై తీవ్ర నిర్లక్ష్యం
- ప్రకటనలతో సరిపెడుతున్న అధికారులు
- పెసర క్వింటాకు దాదాపు రూ.1,480
- నష్టపోతున్న అన్నదాత
- రైతులను దోచేస్తున్న దళారులు
- దిగుబడి తగ్గడంతో పెట్టుబడి ఖర్చులు రాని దుస్థితి
- ప్రభుత్వం, అధికారుల తీరుపై విమర్శలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కూటమి ప్రభుత్వంలో అన్నదాతకు భరోసా లేకుండా పోయిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పెసర, మినుము వంటి అపరాల సాగుచేసిన రైతులకు సరైన ధర దక్కక నష్టాలను చవిచూస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై అధికారుల ప్రకటనలతో సరిపెట్టడం తప్ప ఆచరణలో ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. దీంతో ముఖ్యంగా పెసర రైతులు తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి నెలకొంది. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందేలా చూడాలంటూ అపరాల రైతులు వేడుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. పెదపాడు, ఏలూరు, దెందులూరు, ముదినేపల్లి, మండవల్లి, కైకలూరు, కలిదిండి వంటి మండలాల్లో రైతులు పెద్ద

ఎ త ్ న

అపరాల సాగుచేపట్టారు. మిగిలిన ప్రాంతాల్లోనూ అపరాల పంటను రైతులు సాగు చేశారు. ఏలూరు జిల్లాలో 15,847 ఎకరాల్లో పెసర పంట, 23,437 ఎకరాల్లో మినుము పంటతోపాటు కందులు వంటి ఇతర అపరాల పంటలను దాదాపు 40 వేల ఎకరాల్లో రైతులు సాగు చేశారు. ఈ ఏడాది చీడ పీడల నుంచి అపరాల పంటను కాపాడుకునేందుకు రైతులు గతంలో ఎన్నడూలేని విధంగా కష్టపడాల్సి వచ్చింది. రూ.వేలకు వేలు వెచ్చించి ఐదారు సార్లు పురుగుమందులు పిచికారీ చేయాల్సి వచ్చింది. ఇంత చేసినా దిగుబడి రాని పరిస్థితి నెలకొంది. ఎకరాకు నాలుగు నుంచి ఐదు క్వింటాళ్లు రావాల్సిన దిగుబడి కాస్తా రెండు, రెండున్నర క్వింటాళ్లు దాడడం లేదు. దీంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఒక్కపక్క దిగుబడి తగ్గిపోగా, మరోపక్క పండిన పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర దక్కకపోవడం రైతులను మరిన్ని కష్టాల్లోకి నెట్టేస్తోంది.

మద్దతు ధర కోసం ఎదురుచూపులు

అపరాల పంటల మాసూలు దాదాపు 90శాతంపైగా పూర్తయ్యాయి. పంట రైతుల వద్దే ఉంది. పెసరకు క్వింటాకు రూ.8,682 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. దళారులు మాత్రం క్వింటాకు రూ.7,200 మాత్రమే ఇస్తున్నారు. దీంతో క్వింటాకు రూ.1480 వరకూ రైతులు నష్టపోతున్నారు. ఎకరాకు రెండున్నర క్వింటాళ్ల దిగుబడి లెక్కించినా రైతులు ఎకరాకు రూ.3,700 వరకూ నష్టపోతున్న పరిస్థితి నెలకొంది. ఐదెకరాల పెసర సాగుచేసిన రైతులు మద్దతు ధర దక్కక రూ.18,500 వరకూ నష్టపోతున్నారు. దీంతో రైతులు పండిన పంటను విక్రయించుకుండా కళ్లాల్లోనే ఉంచారు. మినుము పంట విషయంలో కొంత పర్వాలేదనిపించినా పెసర రైతులు మాత్రం తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఎకరాకు రూ.25 వేల వరకూ పెట్టుబడి పెట్టామని, ఒక పక్క దిగుబడి రాక, మరోపక్క సరైన ధరలేక తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు గగ్గోలుపెడుతున్నారు. అపరాల రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఈ నెల ఏడో తేదీన జిల్లా అధికారులు ప్రకటించారు. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా కొనసాగుతోంది. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు జరగలేదు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే మద్దతు ధర దక్కుతోంది

వాసంశెట్టి నాగరాజు, పెసర రైతు, కాట్లంపూడి

'ఆరెకరాల్లో పెసర పంటసాగు చేశాను. రెండెకరాల్లో మాసూలు చేశాను. మిగిలిన పంట మాసూలు చేస్తున్నాను. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. దీంతో వ్యాపారులు క్వింటా రూ7,300లకు మాత్రమే కొనుగోలు చేస్తామని చెబుతున్నారు. ఎకరాకు ఐదు టన్నుల దిగుబడి రావాల్సి ఉండగా రెండున్నర టన్నులే వస్తోంది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం క్వింటాకు రూ.8,682 వరకూ వస్తోంది. పెట్టుబడి ఎకరాకు రూ.25 వేలు వరకూ ఖర్చయ్యింది. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర దక్కేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

దిగుబడి లేదు..మద్దతు ధర దక్కడంలేదు

శ్రీకృష్ణ, పెసర రైతు, జాలిపూడి

'ఏడెకరాల్లో పెసర సాగుచేశాను. మాసూలు చేసిన పంట అలానే ఉంది. వ్యాపారులు క్వింటాకు రూ.7,200 నుంచి రూ.7,300 వరకూ మాత్రమే ధర ఇస్తామంటున్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే మద్దతు ధర దక్కే అవకాశం ఉంటుందని ఎదురుచూస్తున్నాం. ఎకరాకు రెండున్నర క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వస్తోంది. మద్దతు ధర దక్కపోతే తీవ్రంగా నష్టపోతాం.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి

కె.శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి

అపరాల పంటల ధరలు బాగా పడిపోయాయి. ఆలస్యం చేయకుండా వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ప్రకటనలతో సరిపెట్టడం కాదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి. దిగుబడులు రాక, ధరలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

నూరుశాతం పన్ను వసూలుకు చర్యలు

- 2024-2025కు రూ. 34 కోట్లు డిమాండ్
- ఇప్పటి వరకూ రూ.20 కోట్లు వసూలు
- పారిశుధ్యం మెరుగుదలకు ప్రత్యేక ప్రణాళిక
- జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణ శ్రీ

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో నూటికి నూరుశాతం పన్ను వసూలుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణశ్రీ తెలిపారు. పన్ను వసూలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నామన్నారు. పన్ను వసూలు మందకొడిగా ఉన్న మండలాలు, గ్రామాల్లో ప్రత్యేకంగా కేంద్రీకరించామన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.34 కోట్లు డిమాండ్ ఉందని, దీనిలో ఇప్పటివరకూ రూ.20 కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు. ఈ నెల 31వ తేదీ నాటికి మిగిలిన పన్నుల సొమ్ము మొత్తాన్ని వసూలు చేసేవిధంగా చర్యలు వేగవంతం చేశామన్నారు. జిల్లాలో పన్ను వసూలు, పారిశుధ్య నిర్వహణ, ప్లాస్టిక్ నిషేధం, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల ఏర్పాటు వంటి విషయాలను ప్రజాశక్తి నిర్వహించిన ముఖాముఖిలో డిపిఒ అరుణశ్రీ వివరించారు.

ప్రశ్న : జిల్లాలో ఎన్ని మండలాలు ఉన్నాయి? ఎన్ని గ్రామాలు ఉన్నాయి?

డిపిఒ: జిల్లాలో 20 మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో 409 గ్రామాలు ఉన్నాయి.

ప్రశ్న : జిల్లాలో పన్ను వసూలుకు సంబంధించి డిమాండ్ ఎంత ఉంది? ఇప్పటివరకూ ఎంతమేర వసూలు చేశారు?

డిపిఒ : 2024-2025 సంవత్సరానికి సంబంధించి రూ. 30 కోట్ల డిమాండ్ ఉంది. ఇప్పటివరకు రూ. 20 కోట్ల పన్ను వసూలు చేశాం. జిల్లా వ్యాప్తంగా 60 శాతం పన్ను వసూలు నమోదైంది.

ప్రశ్న : పాత ఎరియర్ బకాయి ఎంత ఉంది?

డిపిఒ: జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామ పంచాయతీల్లో సుమారు రూ.4 కోట్ల 48 లక్షల పాత ఏరియల్ బకాయి ఉంది. దీనిలో ఇప్పటికే కొంతమేర వసూలు చేశాం. పాత ఏరియర్ బకాయి వసూలుపై దృష్టి పెట్టడం జరిగింది.

ప్రశ్న : కోటి రూపాయలు బకాయిలున్న గ్రామాలేమైనా ఉన్నాయా?

డిపిఒ : కొవ్వాడ, అన్నవరం, వేల్పూరు, గణపవరం, అత్తిలి వంటి ప్రాంతాల్లో రూ.కోటి వరకూ బకాయి పేరుకుపోయింది. పాలకొల్లు, తేతలి, ఉండి, భీమవరం, పెనుగొండ, మండపాక వంటి ఒక్కో ప్రాంతాల్లో రూ.90 లక్షల వరకూ బకాయి ఉంది.

ప్రశ్న : నూరుశాతం పన్ను వసూలు చేసిన గ్రామాలు ఉన్నాయా? ఇటువంటి గ్రామాలకు ఏమైనా తోడ్పాటు అందించారు?

డిపిఒ : కోమటితిప్ప, మొగల్తూరు, కొత్త నవరసపురం, మైప, వేండ్ర అగ్రహారం, చింతపర్రు, జగన్నాధపురం, మినిమించిలిపాడు, తూర్పుపాలెం, పి.పోలవరం, అప్పన్న చెరువు, వద్దిపర్రు, తోకలపూడి, అప్పారావుపేట, కృష్ణయ్యపాలెం గ్రామాల్లో నూరు శాతం పన్ను వసూలు చేయడం జరిగింది. ఈ గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి మెమోంటోలతో సత్కరించారు.

ప్రశ్న : పన్ను వసూలుకు ఎటువంటి చర్యలు చేపట్టారు? ఎప్పటిలాగా పూర్తి చేస్తారు?

డిపిఒ : ఈ ఏడాది పన్ను వసూలుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. బకాయి ఎక్కువ ఉన్న మండలాలు, గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేశాం. ఉదయం నుంచి సాయంత్రం వరకూ పన్ను వసూలుపైనే సిబ్బంది అంతా పనిచేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ నెల 31వ తేదీలోపు నూరు శాతం వసూలు చేయాలని లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నాం.

ప్రశ్న : పారిశుధ్యం మెరుగుదలకు ఎటువంటి చర్యలు చేపట్టారు?

డిపిఒ : జిల్లా వ్యాప్తంగా పారిశుధ్య మెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. స్వచ్ఛ్ ఆంధ్ర దివాస్ డేలో భాగంగా ప్రతినెలా మూడో శనివారం పారిశుధ్య నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తున్నాం. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి రోడ్డు పక్కన ఎక్కడా చెత్త ఉండకూడదు, చెత్త కనిపించకూడదని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించాం. ఇప్పటికీ చర్యలు ముమ్మరం చేశాం.

ప్రశ్న : జిల్లాలో ప్లాస్టిక్ నిషేధం అమలు ఏ విధంగా జరుగుతుంది?

డిపిఒ: జిల్లాలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని ముఖ్య ఉద్దేశంతో కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, గ్రామాల్లో దీన్ని పటిష్టంగా అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాం. ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు వివిధ కార్యక్రమాలు ఇప్పటికే చేపట్టాం. ప్లాస్టిక్ నిషేధాన్ని పటిష్టంగా అమలు చేసుందుకు చర్యలు వేగవంతం చేశాం.

ప్రశ్న : ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాలు ఎన్ని ఉన్నాయి? నిర్వహణ ఎలా జరుగుతుంది?

డిపిఒ : చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల (ఎస్‌డబ్ల్యుపిసి)పై ప్రత్యేక దృష్టి పెట్టాం. జిల్లా వ్యాప్తంగా 200 కేంద్రాలను వినియోగంలోకి తీసుకొచ్చాం. మిగిలిన గ్రామాల్లో ఈనెల 31వ తేదీ నాటికి నెలకొల్పాలనే లక్ష్యం తీసుకున్నాం. ప్రతి ఇంటి నుంచీ చెత్త సేకరించడం జరుగుతుంది. తడి, పొడి చెత్త వేరుచేసి వర్మీ కంపోస్ట్ తయారు చేస్తున్నారు. వీటి ద్వారా ఆదాయం పొందే విధంగా చర్యలు చేపట్టాం. ఇప్పటికే కొన్ని గ్రామ పంచాయతీలు ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాల ద్వారా ఆదాయం పొందుతున్నాయి.

సమస్యలు వింటూ.. వినతులు స్వీకరిస్తూ

రెండో రోజు కొనసాగిన ప్రజా చైతన్య సైకిల్ యాత్ర

నరసాపురంలో ప్రజా చైతన్య యాత్ర

ప్రజాశక్తి - నరసాపురం

ఇంటి స్థలం, ఇల్లు లేని లబ్ధిదారులకు స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో ఇల్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు, కాలనీల్లో మౌలిక సదుపాయాలు వంటి సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య సైకిల్ యాత్ర ఆదివారం నరసాపురం చేరుకుంది. స్థానిక అంబేద్కర్ సెంటర్లో పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ జిల్లాలో 2019-2024లో 649 లేఅవుట్లలో 1,532 ఎకరాల భూమిని ఇళ్ల స్థలాల కోసం సేకరించారన్నారు. 64,315 మందికి పట్టాలు ఇచ్చారని, పూడిక అవ్వనివి చాలా ఎకరాలు ఉన్నాయని తెలిపారు. కొద్ది మందికి మాత్రమే గతంలో ఇళ్ల నిర్మాణం జరిగిందని పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు జరిగి సొంతిల్లు పొందని లబ్ధిదారులు చాలా మంది ఉన్నారని తెలిపారు. పేదవాడి సొంతింటి కలను నిజం చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వానికి రెడ్ బుక్‌పై ఉన్న చిత్తశుద్ధి హామీల అమల్లో లేదని విమర్శించారు. తక్షణం ఇళ్ల సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఈ సైకిల్ యాత్ర 500 కిలోమీటర్ల మేర 20 మండలాలు, ఆరు పట్టణాల మీదుగా వెళ్తుందని, ఈ యాత్రలో వచ్చే ప్రజా సమస్యల పరిష్కారానికై ఈ నెల 17వ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు, పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ పట్టణంలో ఇళ్ల స్థలాలు లేని లబ్ధిదారులకు మంగళగుంటపాలెంలో స్థల సేకరణ చేశారు గాని పూర్తిస్థాయిలో పూడిక చేసి ఇళ్లు నిర్మించి ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం సంబంధిత అధికారులు ఆ స్థలాన్ని పూర్తిస్థాయిలో పూడిక చేసి లబ్ధిదారులకు రెండు సెంట్ల స్థలాన్ని కేటాయించాలన్నారు. తక్షణం లేఅవుట్‌లో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జెక్కంశెట్టి సత్యనారాయణ, కారుమంచి క్రాంతిబాబు, మామిడి శెట్టి రామాంజనేయులు, గొర్ల రామకృష్ణ, శేషపు అశ్రియ, ఇంజేటి శ్రీనివాసు పట్టణ కమిటీ సభ్యులు మంచి నీలకంఠం, నోములకొండ, కోడి లక్ష్మణ్, మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్‌రావు, గుత్తుల శ్రీరామచంద్రుడు పాల్గొన్నారు.

నరసాపురం నుంచి కొత్త నవరసపురం, పాత నవరసపురం దళిత గ్రామాలకు వెళ్లే రోడ్డును ఉద్దేశపూర్వకంగానే నిర్మించడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు, జిల్లా కమిటీ సభ్యులు కె.క్రాంతిబాబు విమర్శించారు. సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య సైకిల్ యాత్ర ఆదివారం నరసాపురం మండలం చేరుకున్న సందర్భంగా దళితులతో యాత్ర బృందం మాట్లాడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నరసాపురం నుంచి కొత్త నవరసపురం, పాత నవరసాపురం వెళ్లే రోడ్డు అత్యంత అధ్వానంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్లు గడుస్తున్నా నేటికీ దళితుల పట్ల వివక్ష తగ్గడం లేదన్నారు. తక్షణం రోడ్డు నిర్మించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బందం సభ్యులు, దళితులు పాల్గొన్నారు.

యలమంచిలిలో బృందం

యలమంచిలి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్లో పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, కాలనీల్లో మౌలిక సదుపాయాలు వంటి సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సిపిఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర ఆదివారం యలమంచిలి మండలం ఏనుగు వాని లంక, కలగంపూడి, చించినాడ, యలమంచిలి, ఆర్యపేట, మేడపాడు, అడవిపాలెం మీదుగా పాలకొల్లు వైపు సాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని జగనన్న ఇళ్ల స్థలాలను పరిశీలించి స్థానికుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చినప్పటికీ చాలామంది ప్రభుత్వం అందించే సాయం సరిపోకపోవడంతో ఇళ్లు నిర్మించుకోలేదని బృందం వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ పేదలు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం తరపున కనీసం ఐదు లక్షల రూపాయల సాయం అందించాలని, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం మూడు సెంట్ల ఇళ్ల స్థలాన్ని కేటాయించాలని, కాలనీల్లో తాగునీరు, కరెంటు, రోడ్లు, డ్రెయిన్లు వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు.

సిపిఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్రలో భాగంగా చించినాడ చేరుకున్న దళానికి ఓ భూస్వామి ఎస్‌సి శ్మశానానికి ఆనుకొని రొయ్యల చెరువు తవ్వేశారని దీని కారణంగా చెరువులో ఊట నీరు మొత్తం బయటకు చేరి శ్మశానంలో మోకాలు లోతు నీరు నిలిచిపోయిందని, ఎవరైనా చనిపోతే పూడ్చి పెట్టుకునే పరిస్థితి లేదని స్థానికులు తెలియజేయడంతో అక్కడకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా గోపాలన్ యలమంచిలి తహశీల్దార్ గ్రంధి పవన్ కుమార్‌తో ఫోన్లో మాట్లాడుతూ ఎస్‌సి శ్మశానవాటిక పక్కన అసలు చెరువు తవ్వడానికి అనుమతులు లేవని, సంబంధిత భూస్వామి నిబంధనలకు అతిక్రమించి రొయ్యల చెరువు తవ్వడం అన్యాయమని, వెంటనే చర్యలు తీసుకొని గట్టును దూరంగా తరలించాలని లేకుంటే సిపిఎం జిల్లా నాయకత్వంలో ప్రజలను సమీకరించి పోరాటానికి సిద్ధం కావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు, నాయకులు కె.క్రాంతిబాబు, జక్కంశెట్టి సత్యనారాయణ, గొర్ల రామకృష్ణ, శేషపు అశ్రియ్య, బత్తుల విజయకుమార్, దేవ సుధాకర్, గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, ముమ్మిడివరపు ఆంజనేయులు, తెన్నేటి స్టాలిన్, శెట్టిమి భాస్కరరావు, పల్లేరు వెంకటస్వామి, తెన్నేటి శివాజీ, భారతుల పద్మరాజు పాల్గొన్నారు.

యలమంచిలి : తహశీల్దార్‌తో మాట్లాడుతున్న గోపాలన్

పాలకొల్లు: టిడ్కో గహాలను వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి గోపాలన్ కోరారు. ప్రజా చైతన్య సైకిల్ యాత్ర ఆదివారం సాయంత్రం పాలకొల్లు చేరింది. ఈ క్రమంలో బృందం పట్టణంలోని టిడ్కో గృహాలను పరిశీలించి లబ్ధిదారుల సమస్యలు తెలుసుకున్నారు. బతికుండగా ఇల్లు వస్తుందా అని పలువురు బృందం వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. 2016లో టిడ్కో గృహం కోసం అప్పుచేసి లక్ష కట్టామని ఇల్లు స్వాధీనం లేక అద్దె ఇంట్లో ఉంటున్నామని తెలిపారు. ఇప్పుడు బ్యాంకు వాయిదాలు కట్టలేదని ఇల్లు జప్తు చేస్తామని హెచ్చరిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులు ఇంట్లో కూర్చుంటే ఇల్లు రాదని పోరాడాలని గోపాలన్ తెలిపారు. ఈ నెల 17న జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహిస్తున్నామని, లబ్ధిదారులు హాజరు కావాలని కోరారు. బృందంలో మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్, సిపిఎం నేతలు జక్కంశెట్టి సత్యనారాయణ, రామాంజనేయులు, జవ్వాది శ్రీనివాస్, చల్లా సోమేశ్వరరావు, కానేటి బాలరాజు, యర్రా అజయ్ పాల్గొన్నారు.

పాలకొల్లు : మాట్లాడుతున్న జెఎన్‌వి గోపాలన్

అపూర్వ కలయిక

ఆనాటి మిత్రులను కలవడం ఆనందంగా ఉంది : మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

భీమవరం లూథరన్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు 1976-1981 సంవత్సరంలో లూథరన్ హైస్కూల్లో చదివిన అలనాటి మిత్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. అప్పటి ఉపాధ్యాయులను, ప్రస్తుత ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. తరగతి గదుల్లో కూర్చుని చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులు ముగ్గురికి ఆర్థిక సహాయం అందించే తమ అనుబంధాన్ని చాటుకున్నారు. ఆనాటి స్నేహితుల్లో ఒకరైన శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు పాల్గొని చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసి, అందర్నీ ఆత్మీయంగా పలకరించి సందడి చేశారు. ఆత్మీయ మిత్రుల సమ్మేళనానికి కృషిచేసిన కొప్పర్తి అప్పారావు, బుడెం శ్రీనివాసరావు, కాటం రమేష్, తటవర్తి విశ్వేశ్వరరావు, అడబాల శివలను తోటి మిత్రులు అభినందించారు.

40 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు

ఈనెలలోనే డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలి

ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి


విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న కేంద్ర మంత్రి

పాలకొల్లు : ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ ముగిసినందున రాష్ట్రంలో 16 వేల డిఎస్‌సి పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి కోరారు. మంత్రి నిమ్మల రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 700 మంది విద్యార్థులకు ఉచితంగా డిఎస్‌సి కోచింగ్ ఇస్తున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ చేతుల మీదుగా ఆదివారం పాలకొల్లు హై స్కూల్ గ్రౌండ్స్‌లో 3 లక్షలు విలువ చేసే స్టడీ మెటీరియల్స్ విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఎంఎల్‌సి గోపీమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు ఈవిధంగా ఉచితంగా భోజనం పెట్టి, మెటీరియల్ ఇచ్చి నిపుణులచే కోచింగ్ చెప్పిస్తున్న మంత్రి నిమ్మలను కొనియాడారు. గత టిడిపి హయాంలో లక్షా 80 వేల టీచర్ పోస్టులను టిడిపి భర్తీ చేసినట్లు చెప్పారు. గత 5 సంవత్సరాల వైసిపి పాలనలో ఒక్క డిఎస్‌సి పోస్ట్ కూడా భర్తీ చేయలేదని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని అన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ తొలుత 150 మంది ఉంటారని కోచింగ్ ప్రారంభించామని, అయినా 700 మంది వచ్చిన వెనుకకు తగ్గకుండా కోచింగ్ ప్రారంభించామని చెప్పారు. మరో 2 నెలలు బాగా కష్టపడి పాలకొల్లు నుంచి ఎక్కువ మంది డిఎస్‌సికి ఎంపికై పాలకొల్లు నిండా విజేతల ఫ్లెక్సీలతో నింపాలని ఆకాంక్షించారు.

మంత్రి నిమ్మల రామానాయుడు, తాను డిఎన్ఆర్ కళాశాలలో ఉండగా స్నేహితులం అని కేంద్ర మంత్రి చెప్పారు. తాను ఎబివిపిలో ఉండగా నిమ్మల ఎఐఎస్ఎఫ్‌లో పనిచేసారని చెప్పారు. ఇద్దరం ఆయా పార్టీల్లో క్రమశిక్షణతో పనిచేయడం వల్ల మంత్రులుగా ఎదిగినట్లు చెప్పారు. ఇద్దరం మధ్యతరగతి నేపథ్యం అన్నారు. ఉద్యోగం చేస్తున్నప్పుడు ఉద్యోగుల సంక్షేమం కోసం పోరాడామని చెప్పారు. తన తండ్రి పేరున ఫౌండేషన్ ఏర్పాటుకు ధర్మారావు ఫౌండేషన్ ఆదర్శం అన్నారు. డిఎస్‌సి ఉచిత కోచింగ్‌కు కోటి రూపాయలు ఖర్చు అవుతుందని, తమ తండ్రి పేరున ట్రస్ట్ ద్వారా మొదటగా రూ.5 లక్షల విరాళం ప్రకటించారు. ఇంకా సభలో కూటమి నేతలు యర్రంశెట్టి పద్మారావు, ఉన్నమట్ల కబర్ధి, రావూరి సుధ, జక్కంపూడి కుమార్, పెచ్చెట్టి బాబు, జివి ఉన్నారు.

సాయం చేయడంలోనే ఆనందం

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - ఆకివీడు

పరులకు సాయం చేయడంలోనే నిజమైన ఆనందం ఉంటుందని, ఇబ్బందుల్లో ఉన్నవారిని సేవా దృక్పథంతో ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. వందే ముకుంద ఆర్‌సి మీట్ నేతృత్వంలో ఆకివీడు లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన సేవా మహోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలకు ఉపాధి నిమిత్తం రూ.6 లక్షలు విలువ చేసే 30 కుట్టు మిషన్లు, చిరు వ్యాపారులకు 50 గొడుగులు, 10 ట్రై సైకిళ్లు, రెండు వైండింగ్ మిషన్లు, గ్రైండర్లు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమన్నారు. నా చిన్నతనం నుంచి లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను చాలా దగ్గర నుంచి చూశానని తెలిపారు. మా నాన్నగారు లయన్స్ క్లబ్ సభ్యులని, లయన్స్ క్లబ్ అన్నా, గౌరవ సభ్యులు అయినా అంటే తనకెంతో గౌరవమని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఎదుటివారికి సహాయం చేయాలన్నారు. జీవితంలో మన గురించి మనం కాకుండా ఎదుటివారు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారిని సేవా దృక్పథంతో ఆదుకోవాలన్నారు. కలెక్టరేట్‌లో ప్రతి సోమవారమూ జరిగే మీకోసం కార్యక్రమానికి అనేక మంది వారి సమస్యల పరిష్కారానికి వస్తుంటారని, ఈ సందర్భంలో వికలాంగ విద్యార్థి కాలేజీకి వెళ్లి చదువుకోవటానికి ఇబ్బందిగా ఉందని, కాలేజీకి వెళ్లడానికి బైకు కావాలని కోరగా ప్రభుత్వ పరిధిలో సాధ్యం కాదని లయన్స్ క్లబ్ కృష్ణరాజు తెలపగా వెంటనే స్పందించి బైకు ఏర్పాటు చేసి ఆ విద్యార్థికి ఇవ్వడం జరిగిందని అన్నారు. బైకు అందుకున్న ఆ విద్యార్థి ముఖంలో చెప్పలేని ఆనందం చేశానని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా జిల్లాలోని లయన్స్ క్లబ్ మహిళ అధ్యక్షులను కలెక్టర్ చదలవాడ నాగరాణి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎంజెఎఫ్ లయన్ రీజియన్ ఛైర్ పర్సన్ జి.కృష్ణమూర్తి, కనకదుర్గ దంపతులు, స్క్వాడ్రన్ లీడర్ జయసింహ, జిల్లా డిస్టిక్ గవర్నర్ కాకరాల వేణుబాబు, డిస్టిక్ ఫస్ట్ వైస్ గవర్నర్ వి.ఎస్.పాపారావు నాయుడు, సెకండ్ వైస్ గవర్నర్ బి.సుబ్బారావు, సభ్యులు పాల్గొన్నారు.

పిఎసి ఛైర్మన్ పదవి ఎంతో కీలకం

కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

భీమవరం టౌన్ : రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్, భీమవరం ఎంఎల్ఎ అంజిబాబును ఆదివారం కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ కలిసి అభినందించారు. ఆదివారం ఎంఎల్ఎ అంజిబాబు నివాసానికి చేరుకుని వారికి శాలువా కప్పి సత్కరించారు. పిఎసి ఛైర్మన్ పదవి అనేది ఎంతో కీలకమైన పదవి అని, మూడుసార్లు ఎంఎల్ఎగా గెలుపొందిన సీనియర్ నాయకులు ఎంఎల్ఎ అంజిబాబు అన్నారు. వారు ఈ పిఎసి ఛైర్మన్ పదవి అందుకోవడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ అనేది కేబినెట్ స్థాయి పదవితో సమానమని, ఎంఎల్ఎ అంజిబాబు ఇంకా మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం ఎంఎల్ఎ అంజిబాబును సత్కరించారు. టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, పొత్తూరి బాపిరాజు, వినోద్ వర్మ, బిజెపి నాయకులు అరసవల్లి సుబ్రమణ్యం, అడ్డగర్ల ప్రభాకర్ గాంధీ పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

ఎంఎల్ఎ అంజిబాబు

భీమవరం టౌన్ : ఈనెల 14న పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్, భీమవరం ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు పిలుపునిచ్చారు. భీమవరం క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ముందుగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అంజిబాబు మాట్లాడుతూ కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్‌డిఎ ప్రభుత్వాలు ఏర్పడటంలో జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించారని అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సుమారు ఐదు నుంచి ఆరు లక్షల మంది కార్యకర్తలు వస్తారని అన్నారు. సొంత వెహికల్స్ లేని వారి కోసం వాహనాలు ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సభను విజయవంతం చేయడానికి భీమవరం, ఉండి నియోజకవర్గాల బాధ్యత తనపై ఉంచారని తెలిపారు. పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ మరొకసారి సమావేశం ఏర్పాటు చేసుకుని ఏ విధంగా వెళ్లాలి, ఎంతమంది వెళ్లాలి, తదితర ఏర్పాట్ల గురించి త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు. సమావేశంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సచివాలయాలకు ఒక విఆర్‌ఒను నియమించడం సరికాదు

విఆర్‌ఒల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవీంద్ర

భీమవరం టౌన్ : రాష్ట్రంలో రెండు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్ చేసి ఒక విఆర్‌ఒను నియమించడంతో సుమారు 7,500 మంది క్యాడర్ స్ట్రెంత్ తగ్గిపోతుందని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర అన్నారు. ఆదివారం భీమవరం అంకాల ఆర్ట్స్ అకాడమీలో ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం సమావేశాన్ని నిర్వహించారు. రవీంద్ర మాట్లాడుతూ అర్హులైన విఆర్‌ఒలందరికీ సీనియార్టీ ప్రకారం ముందుగా ప్రమోషన్లు కల్పించి, తర్వాత రేషనలైజేషన్ ప్రక్రియలో క్లస్టర్ విధానం తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే విఆర్‌ఒలు అనేక ఇబ్బందులకు గురై ఇతర శాఖ వారి పనులు, సర్వేలతో ఇబ్బంది పడుతుంటే ఇప్పుడు క్లస్టర్ విధానం పేరుతో రెండు సచివాలయాలకు ఒక విఆర్‌ఒను నియమిస్తే రెవెన్యూ సేవలు పూర్తిగా ఆలస్యమవుతాయని, ఇప్పటి వరకు ఉన్న సచివాలయానికి ఒక విఆర్‌ఒ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

రోటరీ సేవా కార్యక్రమాల పరిశీలన

పాలకొల్లు రూరల్: శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు విస్తరించి ఉన్న రోటరీ డిస్ట్రిక్ట్ 3020కు 2024-25 సంవత్సరంకు రోటరీ జిల్లా గవర్నర్‌గా ఉన్న డాక్టర్ మళ్ల వెంకటేశ్వర రావు అధికారిక పర్యటనలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో ఈ సంవత్సరంలో పాలకొల్లు రోటరీ క్లబ్ ఇప్పటి వరకు చేసినటువంటి సేవా కార్యక్రమాలు, వాటి వివరాలు పరిశీలించారు. క్లబ్ మెంబర్స్ చెల్లించిన వార్షిక చందా, పోలియో నిర్మూలన కోసం చందా ఇచ్చిన వారిని అభినందించారు. రోటరీ అనేది ప్రపంచంలోనే మొట్టమొదటి సేవా సంస్థగా ఏర్పడిందని, రోటరీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. అనంతరం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రావాడ సతీష్‌ని గవర్నర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రీజినల్ సెక్రెటరీ డాక్టర్ ఎం.పద్మకుమారి, క్లబ్ సెక్రెటరీ జవాజి కళ్యాణ్, ట్రెజరర్ పోతా బత్తుల సత్యనారాయణ పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రభుత్వం కృషి

ఇఫ్తార్ విందులో ఎంఎల్ఎ రాధాకృష్ణ

తణుకు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మతసామరస్యాన్ని కాపాడుతూ అన్ని వర్గాల ప్రజల అవసరాలు తీర్చే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. తణుకు వేల్పూరు రోడ్డులోని మసీదులో ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎంఎల్ఎ రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బడ్జెట్‌లో రూ.5,434 కోట్లు ముస్లిం సోదరుల అభివృద్ధికి కేటాయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

క్రీడలకు అత్యంత ప్రాధాన్యత : ఎంఎల్ఎ

తణుకు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. బడ్జెట్‌లో సైతం క్రీడలకు ఎక్కువ నిధులు కేటాయించిన ప్రభుత్వం విద్యార్థి దశనుంచే క్రీడలపై ఆసక్తి కలిగించేలా చర్యలు తీసుకుంటోందని అన్నారు. కెఎస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం తణుకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో యోగాసనాలు చేస్తూ మార్షల్ ఆర్ట్స్ నాన్‌చక్స్‌తో 250 మంది చిన్నారులు చేసిన విన్యాసాలు తణుకులో రికార్డు సృష్టించాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఎల్ఎ రాధాకృష్ణ మాట్లాడుతూ యువతను క్రీడల్లో రాణించేలా, వారిలో నైపుణ్యాన్ని గుర్తించి, వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. న్యాయనిర్ణేతగా విశాఖపట్టణానికి చెందిన వి.ఆర్యన్ వ్యవహరించారు. టిడిపి నాయకులు మల్లిన రాధాకృష్ణ, వైద్యులు డాక్టర్ శోభాశరణ్ పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత దళితులదే

జాతీయ దళిత నాయకులు జెబి.రాజు

భీమవరం టౌన్ : భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత దళిత ప్రజలపై ఉందని, భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడవడానికి కొన్ని దుష్ట శక్తులు భయలు దేరాయని జాతీయ దళిత నాయకులు జెబి.రాజు అన్నారు. ఆదివారం భీమవరం అంబేద్కర్ భవన్‌లో ఎస్‌సి వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రక్షణపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ వాటిని ఎదుర్కొనేందుకు ధైర్యంగా దళిత ఉద్యోగులు, దళిత రాజకీయ నాయకులు, యువకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎస్‌సి వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి.రత్నప్రదీప్, జాయింట్ సెక్రటరీ సలీం రాజు, కేసి రాజు పాల్గొన్నారు.

బెల్ట్ షాప్ నిర్వాహకులు అరెస్ట్

తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి ముద్దాయిను అరెస్టు చేసినట్లు తాడేపల్లిగూడెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఇ.స్వరాజ్య లక్ష్మి ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. వేరువేరు ప్రదేశాల్లో దాడులు నిర్వహించి ఈ దాడులలో తాడేపల్లిగూడెం ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ మురళీమోహన్, దొరబాబు, సిబ్బంది కలసి కొండ్రుప్రోలు గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 06 డ్యూటీ పెయిడ్ మద్యం సీసాలను స్వాధీన పరుచుకుని, అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

పాలకొల్లు : పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఆదివారం నిర్వహించిన దాడులలో మండలంలోని శివదేవుని చిక్కాల గ్రామంలో బి.ప్రసాద్ అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 6 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో ఎస్‌ఐలు పి.మహేష్, జి.రఘు, సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ హెచ్చరించారు.

బుల్లెట్ వాహనం దగ్ధం

మొగల్తూరు : మండల కేంద్రం మొగల్తూరులో ఆదివారం సాయంత్రం బుల్లెట్ ద్విచక్ర వాహనం దగ్ధమైన సంఘటనలో పెనుముప్పు తప్పింది. పేరుపాలెం గ్రామానికి చెందిన ఒక కుటుంబం బుల్లెట్ వాహనంపై మొగల్తూరు వచ్చి తిరిగి వెళుతుండగా ఆ వాహనానికి మంటలు వ్యాపించాయి. వేడిని గమనించి బండి నిలుపుదల చేసి కుటుంబ సభ్యులతో కలిసి బండికి దూరంగా వెళ్లారు. ఆ బండి నుంచి సుమారు 30 అడుగులు వరకు మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికులు స్పందించి ఆ మంటలను అదుపు చేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది నరసాపురం నుంచి సంఘటన ప్రాంతానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

అధికారుల నిర్లక్ష్యం.. అక్రమార్కులకు అవకాశం..!

కరకోడు కాల్వను ప్రక్షాళన చేయాలి
స్థానికుల వేడుకోలు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

గతంలో పనిచేసిన అధికారుల నిర్లక్ష్యం అక్రమార్కులకు అవకాశంగా మారింది. దీంతో తమ జాగాతో పాటు పూర్వం నుంచి ఉన్న కరకోడు కాలువ కొవ్వాడ అన్నవరం నుంచి రోడ్డు మీదగా రాయలం డ్రెయినేజీలో కలిసేది. ఈ కాల్వ రైతులకు ఇటు సాగునీరు, అటు మురుగునీరు పారుదలకు ఉపయోగపడేది. అలాంటి కరకోడును అక్రమార్కులు కనుమరుగు చేసేశారు. దీంతో ఈ ప్రాంతంలో పైనుంచి వచ్చే నీరు కిందకు పారుదల లేకపోవడంతో ఇప్పుడు కళ్లు తెరిచిన స్థానికులు ఒక న్యాయవాది ఆధ్వర్యంలో ఈ కాల్వ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో ప్రస్తుతం పనిచేస్తున్న రెవెన్యూ, ఆర్అండ్‌బి ఇరిగేషన్ డ్రెయినేజీ అధికారులకు ఈ వ్యవహారం తలనొప్పిగా మారిందనే చెప్పాలి.



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న అధికారులు

భీమవరంకి ఆనుకుని ఉన్న కొవ్వాడ అన్నవరం గ్రామపంచాయతీలోని అన్నవరం పుంతను ఆనుకుని పూర్వం నుంచి కరకోడు కాలువ ఉండేదని, అయితే ఈ కాలువకు ఆనుకొని వందలాది ఎకరాల పంట పొలాలు సాగు రైతులు చేసేవారిని స్థానికులు చెబుతున్నారు. పంట పొలాన్ని రైతులు కాలవ గాను, డ్రాయిన్ గాను ఉపయోగించేవారు. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ కాలువ బైపాస్ రోడ్డు దగ్గరకు వచ్చేసరికి కొందరు ఆక్రమించుకోగా, బైపాస్ రోడ్డు నిర్మాణం సమయంలో అప్పటి అధికారులు బాధ్యతారాహిత్యంగా డ్రెయిన్‌కు కనీసం పైపులు కూడా పెట్టకుండా రోడ్డు వేశారు. ఇదే అదునుగా చేసుకున్న కొందరు కాలువని కనుమరుగు చేశారు. ఈ కాలువ ప్రక్షాళన చేయకపోతే రానున్న రోజుల్లో మరిన్ని ఇబ్బందులు ఎదురవుతాయని స్థానికులు బలంగా వాదిస్తున్నారు. దీంతో కరకోడు కాలువపై స్థానికులు న్యాయవాది ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో ఈనెల ఐదో తేదీన ఇరిగేషన్ డిఇ ప్రసాద్ రాజు, ఆర్అండ్‌బి డిఇ పివి.రామరాజు, జెఇ రాజశేఖర్, డ్రెయినేజీ ఎఇ ప్రకాష్‌తో పాటు రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. స్థానికులను వివరణ అడిగి తెలుసుకున్నారు. అలాగే గతంలో జరిగిన పొరపాటును సరిచేస్తామని ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు.

దీనిపై ఆర్అండ్‌బి డిఇ రామరాజు మాట్లాడుతూ ఈ బైపాస్ రోడ్డుకు నాలుగు లైన్లు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇంకా ఆదేశాలు రావాలని, ఈ బైపాస్ రోడ్డును ఫోర్ లెన్స్ చేసే సమయంలో ఈ ప్రాంతంలో ప్రత్యేక పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అప్పటి వరకు ఈ ప్రాంతాన్ని కరకోడు అంతా సర్వే చేపట్టే విధంగా రెవెన్యూ అధికారులకు ఒక లెటర్ రాస్తామని తెలిపారు. ఇదే విషయాన్ని సర్వే చేయాలని ఇటు ఇరిగేషన్, డ్రెయినేజీ అధికారి కూడా కోరారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారులు

కబడ్డీ పోటీలకు 24 మంది ఎంపిక

తణుకు : పశ్చిమగోదావరి జిల్లా సబ్ జూనియర్ అండర్-16 బాలుర, బాలికల కబడ్డీ సెలక్షన్స్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల తణుకులో నిర్వహించినట్లు కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ యలమరెడ్డి శ్రీకాంత్ తెలిపారు. బాలుర ఎంపికలను టిడిపి నాయకులు బసవ రామకృష్ణ ప్రారంభించగా, బాలికల ఎంపికలను తణుకు పట్టణ బిజెపి అధ్యక్షులు బొల్లాడ నాగరాజు ప్రారంభించారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుంచి 200 మంది క్రీడాకారులు హాజరైనట్లు, వారి నుంచి 12 మంది బాలురను, 12 మంది బాలికలను ఎంపిక చేసి కడప జిల్లాలోని పులివెందులలో జరిగే 39వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా తరపున పంపుతున్నట్లు సెలక్షన్స్ ఆర్గనైజర్ సంకు సూర్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆత్మకూరు రామకృష్ణ, తమరాపు సత్యనారాయణ, బండి సోమేంద్ర నాయుడు, ఎస్.భాస్కరశర్మ, వ్యాయామ ఉపాధ్యాయులు కె.షణ్ముఖం పాల్గొన్నారు.

అత్యాచారాలు, హత్యలు ఆగేదెన్నడు?

ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ

తణుకు : అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఎన్ని సంవత్సరాలు జరిగినప్పటికీ బాలికలపై, మహిళలపై, వృద్ధులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు జరుగుతూనే ఉంటున్నాయని ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ విమర్శించారు. శనివారం స్థానిక అమరవీరుల భవనంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణ మాట్లాడుతూ మహిళలపై దాడులు ఆగటం లేదని, హింస బాగా పెరిగిందని అన్నారు. ఒక పక్క సనాతన ధర్మం పేరుతో మహిళలపై విపరీతమైన అక్కసు కక్కుకుంటున్నారని, మళ్లీ మహిళలను 100 సంవత్సరాలు వెనక్కి నెట్టే విధంగా పాలకులు మాట్లాడుతున్నారని, ఆనాటి సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకురావాలని వారు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ ఇవ్వలేదని, ఏకారణంతో అయితే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఐక్యరాజ్యసమితి ప్రకటించిందో ఆ కారణాలు పక్కకి పోయి మార్చి 8వ తేదీ అంటే మహిళలకి ఒక దండ వేసి, ఒక శాలువా కప్పి, గౌరవించడం లాగా తయారైందని అన్నారు. మహిళలందరూ ఐక్యంగా పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి కొత్తూరి నాగరత్నం, మహిళలు పాల్గొన్నారు.

దుర్గాప్రసాద్‌కు సత్కారం

పాలకోడేరు : వయోవృద్ధుల సంక్షేమ అప్లెంట్ ట్రిబ్యునల్, మండల లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులుగా సేవలు అందిస్తున్న విస్సాకోడేరు గ్రామానికి చెందిన మేళం దుర్గ ప్రసాద్‌కు అరుదైన సత్కారం లభించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్, మండల లీగల్ సర్వీస్ అథారిటీ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా జడ్జి లక్ష్మీ నారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యూటన్ ఆధ్వర్యంలో సత్కరించారు. సేవలకు గుర్తింపుగా సత్కారం అందుకోవడం నాపై మరింత బాధ్యత పెంచిందని దుర్గాప్రసాద్ వెల్లడించారు.

ప్రతిభావంతులను ప్రోత్సహించాలి : ఎంఎల్ఎ

భీమవరం టౌన్ : దాతలందిస్తున్న సహకారాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. ఆదివారం భీమవరం అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో అల్లూరి సీతారామరాజు సేవా సమితి ఆధ్వర్యంలో 47 మంది దాతల సహకారంతో పట్టణంలోని 219 మంది విద్యార్థులకు రూ.10 లక్షల 95 వేల స్కాలర్ షిప్‌లను ఎంఎల్ఎ అంజిబాబు అందించారు. ప్రతిభావంతులను ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లోనూ రాణిస్తారని, ప్రతిభకు పేదరికం అడ్డుకాదని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ వేగేశ్న కనకరాజు సూరి పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం : విప్ నాయకర్

నరసాపురం : మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జనసేన కార్యాలయంలో వేటకు వెళ్లే మత్స్యకారుల బోట్లకు, ప్రభుత్వం అందించే డీజిల్‌పై సబ్సిడీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా విప్ నాయకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మత్స్యకారుల జీవనోపాధికి అన్నివిధాల సహకరిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు మత్స్యకారుల జీవన స్థితిగతులను అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారుల బోట్లకు డీజిల్‌పై అందిస్తున్న రాయితీని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, మైలా వసంతరావు పాల్గొన్నారు.

మూడు సోమవారాలు విధుల బహిష్కరణ

ఎన్‌టిఆర్ వైద్య సేవా ఉద్యోగులు స్పష్టం

భీమవరం : డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు వారి ప్రధాన సమ స్యల పరిష్కారం కోరుతూ మూడు రోజులపాటు విధులు బహిష్కరణ చేయనున్నారు. ఈనెల 10, 17, 24 తేదీల్లో మూడు సోమవారాల పాటు రాష్ట్రం మొత్తం ఉద్యోగులంతా విధులు బహిష్కరిస్తున్నట్లు ఎపి వైద్య సేవ ఎంప్లాయీస్ జెఎసి యూనియన్ నాయకులు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్‌టిఆర్‌పిఎస్ పథకాన్ని బీమా పరిధిలోకి తీసుకెళ్లేందుకు రంగం సిద్ధంచేస్తుంది. ఆప్కాస్ రద్దు దిశగా ఇప్పటికే అడుగులువేసిన ప్రభుత్వం ఏప్రిల్ నుంచి బీమా సేవలు కొనసాగుతాయని తెలిపింది. ఈ పరిణామాలతో రాష్ట్రంలో పనిచేస్తున్న ఎన్‌టిఆర్‌పిఎస్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో గత 17 ఏళ్లుగా రాష్ట్ర ప్రజలకు ఉచిత సేవలందించడంలో కీలక పాత్ర పోషించిన మొత్తం ఫీల్డ్ సిబ్బంది ప్రభుత్వాల నుంచి ఎటువంటి లబ్ధి పొందలేకపోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రభుత్వ లెక్కల్లో చూపించి కనీస వేతనాలు అమలు చేయకుండా అరకొర జీతాలతో సరి పెట్టేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, ప్రతి శాఖలో వేతనాలు మారుతున్నాయి.. కానీ ఎన్‌టిఆర్‌పిఎస్ ఉద్యోగుల జీవితాలు మారడం లేదు. కుటుంబ పోషణ భారమై తమ గోడును ప్రభుత్వానికి విన్నవించాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిదీ

ప్రభుత్వ బాలికల హాస్టల్ విద్యార్థులకు గుడ్డ సంచుల పంపిణీ

ప్రజాశక్తి - భీమవరం టౌన్

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత, ప్రతిఒక్కరూ గుడ్డ సంచులనే వినియోగించాలని న్యాయవాది ఉండపల్లి రమేష్ నాయుడు, అరసవల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అరసవల్లి సుబ్రమణ్యం, టిడిపి నాయకులు మదాసు కనకదుర్గ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం గునుపూడిలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఆదివారం ప్లాస్టిక్ నిషేధంపై అవగాహనా సదస్సు నిర్వహించి బాలికలకు గుడ్డ సంచులను పంపిణీ చేశారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, ఎస్‌కె చాన్ భాషా, కొండ్రు శ్రీనివాస్ మాట్లాడుతూ నెలరోజులుగా ప్లాస్టిక్ నిషేధంపై వాడవాడలా అవగాహన, ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ప్లాస్టిక్ నిషేధం మన కర్తవ్యమని, గుడ్డ సంచులనే వాడాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించకపోతే మున్సిపల్ అధికారులు కఠిన చర్యలతోపాటు జరిమానాలు కూడా విధిస్తున్నారని తెలిపారు. అనంతరం 60 మందికి ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు.

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఎంఎల్ఎ పితాని

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఆచంట నియోజకవర్గం పరిధిలో దారిద్ర రేఖకు దిగువనున్న పేదలకు సంబంధించి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన 27 మంది బాధితులకు ఆదివారం ఎంఎల్ఎ కార్యాలయంలో మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ రూ.20,01,933 విలువ గల చెక్కులు అందజేశారు. ఆచంట నియోజకవర్గంలోని పెనుమంట్ర, పెనుగొండ, ఆచంట, పోడూరుకు చెందిన లబ్ధిదారులు చెక్కులు అందుకున్నారు. ఈమేరకు ఆచంట మండలం పెనుమంచిలి గ్రామంకు చెందిన కట్టా శకుంతల రూ.52,384, భీమలాపురం గ్రామం కంకటాల విశ్వనాథం రూ.15 వేలు, పెదమల్లం గ్రామం ఆదిమూలం నాగలక్ష్మి రూ.77,991, దిరిశాల సత్యవతి రూ.30 వేలు, గంధం మానస రూ.37,292, కరుగోరుమిల్లి గ్రామంలో జోగి నాగరాజు రూ.55,700, కొడమంచిలి గ్రామంలో జక్కంశెట్టి వెంకట లక్ష్మి రూ.37,378, పెనుగొండ మండలం పెనుగొండ గ్రామంలో వెంద్ర శ్రీనివాసరావు రూ.1,34,010, ఇల్లపర్రు గ్రామంలో చేకూరి ఉమారాణి రూ.81 వేలు, ముల్లపర్రు గ్రామంలో పితాని త్రిమూర్తులు రూ.60 వేలు, సిద్ధాంతం గ్రామంలో చిన్నం మావుళ్లు రూ.30 వేలు, పోడూరు మండలం పెమ్మరాజు పోలవరం కేత ఉమామహేశ్వరి రూ.30,028, మామిడిశెట్టి వరలక్ష్మి రూ.10 వేలు, మామిడిశెట్టి గానేశ్వరరావు రూ.10 వేలు, గుమ్మలూరు గ్రామంలో కనికెళ్ల భానుమతి రూ.లక్షా 62 వేలు, పోడూరు గ్రామంలో గుమ్మళ్ల గోపాల కృష్ణ రూ.97,666, కవిటం గ్రామంలో రావూరి లక్ష్మి రూ.1,52,119, పెనుమంట్ర మండలంలోని పెనుమంట్ర గ్రామంలో కడిమి గంగూలి రూ.25 వేలు, నకిమిల్లి గోపయ్య రూ.25,166, వెలగాలవారి పాలెం గ్రామంలో వెలగల సౌభాగ్య లక్ష్మి రూ.లక్షా 62 వేలు, నెగ్గిపూడి గ్రామంలో మేడపాటి వెంకట మురళీకృష్ణా రెడ్డి రూ.1,69,596 నగదు గల చెక్కులను ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో గుబ్బల మాధవ్, రుద్రరాజు రవిరాజు, వి.బులిరామిరెడ్డి, రుద్రరాజు రమేష్ రాజు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థీ ప్రథమ స్థానం సాధించడమే లక్ష్యం

శశి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఖండాపు శ్రీనివాస్

ప్రజాశక్తి - ఉండి

త్వరలో జరిగే పదో తరగతి పరీక్షలలో ప్రతి విద్యార్థి ప్రథమ స్థానం సాధించడమే లక్ష్యంగా విద్యాబోధన చేయడం జరుగుతుందని ఉండి శ్రీశశి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఖండాపు శ్రీనివాస్ అన్నారు. తమ పాఠశాలలో 32 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారని, వారిలో 17 మంది ఎ-గ్రేడ్ విద్యార్థులు, 15 మంది బి-గ్రేడ్ విద్యార్థులు ఉన్నారని అన్నారు. ప్రతి సబ్జెక్టులోనూ సిలబస్ పూర్తయిందని, ఉదయం, సాయంత్రం అదనపు తరగతి గదులు నిర్వహించి పాఠ్యాంశాలు పునశ్చరణ చేయించడం జరుగుతుందన్నారు. దీనివల్ల విద్యార్థులలో మేధాశక్తి పెరిగి సబ్జెక్టుపై అవగాహన మరింత పెరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం తన పాఠశాల నుంచి మండల స్థాయి ర్యాంకు తెచ్చుకోవడం జరుగుతుందని, ఈసారి కూడా ర్యాంకును పదిలం చేసుకునేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి ఆదివారం స్లిప్ టెస్టులు పెట్టడం ద్వారా విద్యార్థులలో మరింత పోటీతత్వం నెలకొనేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

అందరికీ ఉద్యోగాల కల్పనే జాబ్ మేళా లక్ష్యం

ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం



మాట్లాడుతున్న ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్

ఒక వ్యక్తికి ఉద్యోగం కల్పిస్తే ఆ కుటుంబానికి మేలు చేసినట్లు అవుతుందని, నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తాడేపల్లిగూడెం ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జనసేన ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని పెద్ద తాడేపల్లి లోటస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ యువతకు ఉద్యోగం కల్పిస్తే ఆ కుటుంబానికి మేలు జరుగుతుందన్నారు. కుటుంబంలోని అందరూ చదువుకుంటే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించడమే ధ్యేయమన్నారు. జాబ్ మేళాలో ఉద్యోగాలు రాలేదని నిరుత్సాహం చెందవద్దని, మరలా ఉద్యోగ మేళ నిర్వహిస్తామన్నారు. లోటస్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ గత నెలలో జాబ్ మేళా నిర్వహించవలసి ఉండగా ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడిందన్నారు. ఈరోజు జరిగిన జాబ్ మేళాకు 6,200 మంది ఉద్యోగాలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. జాబ్ మేళా నిమిత్తం హాజరైన యువతీ యువకులకు భోజన వసతులు ఏర్పాటు చేసినట్లు రాజేష్ తెలిపారు. ఇకపై ప్రతి ఏడాది జాబ్ మేళా ఏర్పాటు చేస్తామన్నారు. జాబ్ మేళా నిర్వహణకు సహకరించిన లోటస్ స్టాఫ్, ఓల్డ్ వింగ్ వాలంటీర్స్‌కు, ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బొలిశెట్టి దేవి ప్రియ, జనసేన నాయకులు వర్తనపల్లి కాశి, జనసేన ఐటీ వింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ, ఏలూరు

బహిరంగ వేలము నోటీసు

ROC.No.257888/2025/A1 Dt.01.03.2025

ఏలూరు నగరపాలక సంస్థ ఆధీనములో గల మేకల కటేళ యందు 2025-2026 సంవత్సరమునకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ నెం.1 **తేది.20.2.2025** నందలి నిబంధనలు ప్రకారము **ది.01.04.2025 నుండి ది.31.03.2026 వరకు** గల 12 నెలల కాలమునకు గాను మేకల కటేళ గుత్తహక్కు లీజుకిచ్చుటకు **ది.21.03.2025 శుక్రవారం ఉదయం గం.11.00 లకు** బహిరంగల వేలము నిర్వహించబడును. బహిరంగ వేలములో పాల్గొనదలచిన వారు బహిరంగ వేలములో పాల్గొనుటకు కావలసిన ధృవ పత్రములు అన్నియు ఏలూరు నగరపాలక సంస్థ రెవెన్యు విభాగము నందు **ది.20.03.2025 సాయంత్రం 5.00 గంటల** లోపు దాఖలు పర్చవలెను. పాటపాడదలచిన వారు బహిరంగ వేలమునకు సంబంధించిన షరతులను ఆఫీసు పనివేళలలో రెవెన్యూ విభాగము వారి నుండి పొందగలరు. ఇతర వివరములకు ఆఫీసు పనిచేయువేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

సంప్రదించవలసిన ఫోన్ నెం.9849907144, 7013187783, 9492974794.

సం/- కమీషనర్,
నగరపాలక సంస్థ, ఏలూరు.

పి 4 సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి : ఎంపిడిఒ

గణపవరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పి నాలుగు సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని గణపవరం ఎంపిడిఒ ఆర్.బేబి శ్రీలక్ష్మి తెలిపారు. ఆదివారం స్థానిక మూడవ సచివాలయ పరిధిలో జరిగిన సర్వేలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు పి నాలుగు వర్క్ ఫ్రం హోం, మొదలగు సర్వేను మండలంలోని 20 సచివాలయాల్లో శనివారం, ఆదివారం మండల లెవెల్ అధికారులు, సచివాలయ సిబ్బంది సర్వే చేసినట్లు తెలిపారు.

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం అందజేత

కాళ్ల : కాళ్లకూరు గ్రామం కొత్త కాలనీకి చెందిన దావులూరి సుందరమ్మ(70) అనారోగ్యంతో మరణించారు. దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ దాట్ల వెంకట రామరాజు ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. మట్టి ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సుందరమ్మ మనవడు సోడాదాసి మోజేష్‌కి ఆదివారం అందజేశారు.

పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, పేరుపాలెం సౌత్ గ్రామానికి చెందిన సత్తినేని కృష్ణకాంత్, తండ్రి: త్రిమూర్తులు అను నేను గ్రామంలో ఇంటి నుండి పాస్‌పోర్ట్ నెం. **Z7247410** గల పాస్‌పోర్ట్ తీసుకుని ద్విచక్ర వాహనంపై మొగల్తూరు వెళుతూ ఉండగా మార్గమధ్యంలో నా పాస్‌పోర్ట్ జారి పడిపోయింది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

సత్తినేని కృష్ణకాంత్
S/o. త్రిమూర్తులు,
మొగల్తూరు మండలం, పేరుపాలెం సౌత్,
మోగదారమ్మ గుడి వద్ద,
పిన్ కోడ్ : 534281
సెల్: 94411 71757

మహారాజశ్రీ ఏలూరు అడిషనల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టు

E A.337/24 in EA.4/2022 in OS.271/16

Between :
somisetty srinivasulu ...DHR
vs
yanamandra Durga prasad(died) and others ...Jdrs/ loop Proposed parties

To,
1.Yanamandra to srirama Lakshmi
w/o Durga Prasad.
2.yanamandra vishunuviswa Teja
S/o Durga Prasad
3.yanamandraL.R Vishnavi
D/o.Durga Prasad
Near santhi convent
Kammavari street , Bhimadole, Bhimjcj.

ఇందుమూలంగా తెలియ జేయనది ఏమనగా పై కోర్టనందు మీ మ్ములను చని పోయిన Y.దుర్గ ప్రసాద్ తరపున వారసులుగా చేర్చమని కోరుచు పిటిషనర్ పిటిపషన్ దాఖలు చేసినారు. కావునా మీరు **ది.13.3.2025**వ తేదిన పై కోర్టులో ఉదయం గం10.30 ని॥ల మీరు స్వయంగా గానీ వకీల్ ద్వార గానీ హాజరు అయి, మీకుగల అక్షేపన్లను తెలియపర్చేది. లేని యెడల మీ పరోక్షంలో సదరు పిటిషన్ విచారించబడునని తెలుసుకునేది.

V.జ్యోత్స్న
తేది.08.03.25 పిటిషనర్/డిహెచ్ఆర్ ఏలూరు.

మహారాజశ్రీ తణుకు నాల్గవ జిల్లా జడ్జి వారి కోర్టులో

G.W.O.P.No. 19/2024

Between:
అందే వరలక్ష్మి ...పిటిషనరు
మరియు
అందే నాగబాబు ...రెస్పాండెంటు

పిటిషనరు తరుపున చేసిన ప్రకటన

పై నెంబరు గ్రంధములో పిటిషనరు రెస్పాండెంట్లు మైనరు కుమార్తె అయిన అందే హర్షిణి సాయి (7సం॥ పుట్టిన తేది. 01-05-2017) మైనరు కుమారుడు అందే హేమన్స్ సాయి (4సం॥ పుట్టిన తేది. 21-07-2020) లను రెస్పాండెంటు కస్టడి నుండి నేచురల్ గార్డియన్ తల్లి అయిన పిటిషనరుకు కస్టడి ఇప్పించవలసినదిగా కోరుచూ పిటిషనరు పై కోర్టు నందు గార్డియన్ O.P No. 19/2024 పిటిషను దాఖలు చేయించుకొనియున్నది. సదరు O.P పై కోర్టు నందు **ది. 27-03-2025 తేదినకు** వాయిదా ఉన్నది. అందు విషయమై దగ్గరి బంధువులకు గాని, మరెవ్వరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 27-03-2025 తేదిన ఉదయం 10:30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలసినదిగా యి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

నీలం హరీష్ నాయుడు
తణుకు పిటిషనరు తరుపు అడ్వకేట్
ది. 09-03-2025 తణుకు
సెల్ నెం: 92932 22187

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) KOVVUR

O.S.No.295/2023

మాస్టర్ చిరుకూరి మెహన్ సాయి దర్మతేజ ...వాది
(Being minor rep by his next friend/guardian and mother Smt Chirukuri@Atkuri Pavani)
మరియు
చిరుకూరి ధర్మేంద్ర మూర్తి వగైరా ...ప్రతివాదులు

To:-
4వ ప్రతివాది:- తోటకూర శ్రీనివాసరావు,తండ్రి అచ్చుత రామారావు, వయస్సు 38, వ్యవసాయం, వింజరం, కుకునూరు మండలం, ఏలూరు జిల్లా
సెల్ నెం. 7799446615

పై నెంబరు దావాలో దావా సంగతులు తెలియజేయు నిమిత్తం 4వ ప్రతివాదికు కోర్టు ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను ఎన్ని పర్యాయాలు దావా సమన్లు పంపినప్పటికి సదరు 4వ ప్రతివాది బుద్ధి పూర్వకముగా Avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా దావా సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు దావాలో మీకు ఏవైనా అభ్యంతరములు వున్న యెడల **ది.20-03-2025**వ తేదిన ఉదయం **10.30**ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చుకోవచును. లేనియెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా : 20-03-2025

అత్కూరి సత్యనారాయణ
వాది తరపు అడ్వకేట్
కొవ్వూరు కొవ్వూరు, తూ॥గో॥జిల్లా
ది.27-02-2024 సెల్.984984197